క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



బయ్యారం: మండలంలోని కాచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి సోమవారం ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరితగతిన ఆలయ నిర్మాణం పూర్తి చేసుకొని విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముసలయ్య, సొసైటీ అధ్యక్షుడు మధుకర్‌రెడ్డి, నాయకులు ప్రవీణ్‌నాయక్, సమ్మయ్య, పాండు పాల్గొన్నారు.

ధైర్యంగా ఫిర్యాదు చేయాలి

మహబూబాబాద్ అర్బన్: ఆకతాయిలు వేధిస్తే బాలికలు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని షీటీం ఎస్సై సునంద తెలిపారు. జిల్లా కేంద్రంలోని నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం షీటీం ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.లక్ష్మణ్‌నాయక్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ అనిల్ కుమార్, అధ్యాపకులు సాంబశివరావు, రాజశేఖర్, శ్రీనివాస్, హతిరామ్, ఖాసీం, సుమన్,యుగేంధర్, సుమలత, ప్రభావతి పాల్గొన్నారు.

పేర్లను తొలగించాలి

నెహ్రూ సెంటర్: కాట్రపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో అక్రమంగా ఓటర్ జాబితాలో చేర్చిన ఇతర గ్రామ ముదిరాజుల పేర్లను తొలగించాలని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ సభ్యుడు గడ్డం నాగార్జున అన్నారు. ఎంసీపీఐ(యూ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జిల్లా మత్స్యశాఖ అధికారికి సోమవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సహకార సంఘం గ్రామ ఉపాధ్యక్షుడు గడ్డం ఉప్పలయ్య, భద్రయ్య, యాకయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సెలవు రోజుగా ప్రకటించాలి



మహబూబాబాద్ రూరల్: ప్రభుత్వం సేవాలాల్ జయంతి ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించాలని, ఉత్సవాలకు రూ.10 కోట్లు నిధులు కేటాయించాలని సేవాలాల్ సేన రాష్ట్ర కోకన్వీనర్ ధరావత్ వెంకన్ననాయక్ తెలిపారు. జయంతి ఉత్సవాల కరపత్రాలను సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు గుగులోత్ నందులాల్ నాయక్, మాలోత్ సురేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాదావత్ రాంబాబు నాయక్ పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ప్రారంభం

నెల్లికుదురు: సీసీ కెమెరాల నిఘాలో మండలంలోని మేచరాజుపల్లి గ్రామం ఉందని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గ్రామస్తులు నడుచుకోవాలని తొర్రూర్ సీఐ గణేష్ సూచించారు. మేచరాజుపల్లి గ్రామంలో సోమవారం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ఎస్సై చిర్ర రమేష్ బాబుతో కలిసి ప్రారంభించారు.

ఎస్టీ వర్గీకరణ కోసం ఉద్యమిద్దాం..

కొత్తగూడ: షెడ్యూల్ తెగల వర్గీకరణ కోసం ఉద్యమించాలని తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య డిమాండ్ చేశాడు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్ట దలచిన ఉద్యమ కార్యాచరణ రూపొందించారు. ఈ సమావేశంలో తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్, నాయకులు శ్రావణ్, కన్నయ్య, యాదగిరి, రాము, అశోక్, శ్రీను, జనార్దన్, వెంకటరత్నం పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో మెరుగైన వైద్య సదుపాయాలు

చిన్నగూడూరు: పీహెచ్‌సీలో మెరుగైన వైద్య సదుపాయాలు అందుతాయని ఉగ్గంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని ఉగ్గంపల్లి మంచ్యాతండాకు చెందిన ప్రియాంకకు పురిటి నొప్పులు రావడంతో నార్మల్ డెలివరీ చేశాడు. ఈ కాన్పులో 2.7 కేజీల బరువుతో మగబిడ్డకు

నామినేషన్‌కు తరలిన ఉపాధ్యాయులు

మహబూబాబాద్ అర్బన్: ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పింగిలి శ్రీపాల్‌రెడ్డి నామినేషన్‌కు మానుకోట జిల్లా నుంచి పీఆర్టీయూ ఉపాధ్యాయులు నల్లగొండకు సోమవారం తరలివెళ్లారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సంక బద్రినారాయణ, జిల్లా బాధ్యులు భూక్య రాంజీనాయక్, గీత, ఉమాదేవి, వెంకట్‌రెడ్డి, సునీత, కౌసల్య, సుశీల పాల్గొన్నారు.

బస్సే ఎరగని ఏజెన్సీ

- ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్న తండావాసులు
- తారు రోడ్లు ఉన్నా బస్సు సౌకర్యం లేదు
- ఉపయోగం లేకుండా పోతున్న మహాలక్ష్మి పథకం



బయ్యారం: పాలకులు మారిన ఏజెన్సీ వాసుల ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న కష్టాలు మాత్రం మారడం లేదు. ప్రతి ఎన్నికల సందర్భంగా హామీలను ఇస్తున్న రాజకీయ నాయకులు తరువాత ఇచ్చిన హామీలను అమలు చేయని పరిస్థితి ఉంది. మండలంలో 29 గ్రామపంచాయతీలు ఉండగా వీటిలో బయ్యారం, జగ్గుతండా, కొత్తపేట, సంతులాల్ పోడుతండా, నామాలపాడు పంచాయతీలు మినహా మిగతా 24 పంచాయతీలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం అందుబాటులో లేదు. దీంతో ఏజెన్సీ వాసులు ఊరి నుంచి బయటకు వెళ్లాలంటే ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుంది.

ఉపయోగం లేకుండా పోతున్న 'మహాలక్ష్మి'

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రంలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణంను అందుబాటులోకి తెచ్చారు. మండలంలో 25 పంచాయతీలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ఆయా పంచాయతీల పరిధిలోని వందలాది మంది మహిళలు ప్రతిరోజు మండల కేంద్రానికి వచ్చి పోయినప్పుడు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి చార్జీలు భరించాల్సి వస్తుంది. దీంతో మహాలక్ష్మి పథకం తమకు ఉపయోగం లేకుండా పోతుందని ఏజెన్సీ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ఏజెన్సీ పల్లెలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని పలువురు కోరుతున్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి



చిన్నప్పటి నుంచి ఇప్పటి వరకు తమ గ్రామానికి బస్సు వస్తే చూడాలనే కల ఉంది. మట్టి, కంకర రోడ్లు పోయి తారురోడ్లు వచ్చినప్పటికీ ఆర్టీసీ బస్సు మాత్రం మా పల్లెలకు రావడం లేదు. ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నాం. బస్సు సౌకర్యం కల్పించాలి.

– పాడుగు సుగుణ, లక్ష్మీపురం

స్కాలర్‌షిప్‌నకు ఎంపికైన విద్యార్థులు



మహబూబాబాద్ అర్బన్: విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

మహబూబాబాద్ అర్బన్: నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు రూ.12వేలకు జెడ్పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు ఎంపికైయ్యారని హెచ్‌ఎం ఆరుద్ర వెంకటేశ్వర్లు తెలిపారు. ఉపాధ్యాయ బృందం అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దేవేంద్రమ్మ, ఉపాధ్యాయులు గిరిజ, శ్రీవాణి, సునీత, విద్యార్థులు ఎస్‌కె.అస్మ, సన పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: ఎన్‌ఎంఎంఎస్ ఫలితాల్లో మండలంలోని కంబాలపల్లి జెడ్పీ హైస్కూల్ విద్యార్థి బిర్రు అనీష్ ప్రతిభ కనబర్చినట్లు హెచ్‌ఎం రమేష్ బాబు సోమావారం తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థిని హెచ్‌ఎం ఉప్పలయ్య, సోహెన్ శ్రీధర్ రెడ్డి, శ్రీనివాసరావు, తిరుపతి, సతీష్ కుమార్, సోమేశ్వర్ పాల్గొన్నారు.

కేసముద్రం: మండలం కల్వల జెడ్పీహైస్కూల్‌కి చెందిన విద్యార్థులు బోగోజు శ్రీనిధి, కూన శివగణేష్, ఇనుగుర్తి మండలం కోమటిపల్లి జెడ్పీ హైస్కూల్‌కి చెందిన గుర్రం ప్రవీణ్‌కుమార్ స్కాలర్‌షిప్‌నకు అర్హత సాధించినట్లు ఆపాఠశాల హెచ్‌ఎంలు బండారు నరేందర్, జ్యోతి తెలిపారు.

కురవి: మండలంలోని మోద్గులగూడెం జెడ్పీ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న ఐదుగురు విద్యార్థులు సీహెచ్.ప్రణతి, టి.సహాస్, కె.సుధీర్, ఆర్.పల్లవి, బి.సోనియా జాతీయ స్థాయి మెరిట్ స్కాలర్‌షిప్‌లు వచ్చినట్లు హెచ్‌ఎం ఎం.సత్యనారాయణ చారి సోమవారం తెలిపారు. ఉపాధ్యాయులు శ్రీరాములు, లత, సలీం, ఇందిరా, దీపికా, వీరన్న, రజిత, భాగ్యలక్ష్మి, విష్ణు అభినందించారు.

మల్యాలలోనే భవనం నిర్మించాలి



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మహబూబాబాద్: మానుకోట మండలంలోని మల్యాల గ్రామంలోనే ఉద్యానవన కళాశాల భవనం నిర్మాణం చేయాలని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మల్యాల గ్రామస్తులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. మల్యాల గ్రామంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విశ్వవిద్యాలయంతోపాటు కృషి విజ్ఞాన కేంద్రం ప్రాంతంలోనే ఉద్యానవ కళాశాల భవనం నిర్మించాలన్నారు. విశ్వవిద్యాలయాల పేరున 150ఎకరాల భూమి ఉందని, అక్కడ భవన నిర్మాణం చేస్తే విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో రంజిత్, మహబూబ్ పాషా, వెంకన్న, అశోక్, మురళీ పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో తీవ్రగాయాలు

మహబూబాబాద్ రూరల్: పొట్టకూటి కోసం సుతారి పనికి వెళ్లగా 11కేవీ విద్యుత్ తీగలు తగిలి ఒకరికి తీవ్రగాయాలై పరిస్థితి విషమంగా మారిన సంఘటన జిల్లా కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలోని మిస్త్రీ కాలనీకి చెందిన మేస్త్రీ బూర్గుల మల్లయ్యను మరో మేస్త్రీ రావుల సమ్మయ్య పనికి తీసుకెళ్లాడు. జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ కాలనీలో గులగట్టు శ్రీనివాస్, గులగట్టు స్వరూప ఇళ్లలో ఇంటి పైకప్పు వద్ద ఫ్లోరింగ్, గోడ నిర్మాణ పనులు చేస్తున్నారు. ఈక్రమంలో సమీపంలో ఉన్న 11కేవీ విద్యుత్ తీగలు మల్లయ్యకు తగిలాయి. షాక్‌తో మల్లయ్య తీవ్రగాయాలయ్యాయి. వెంటనే స్థానికులు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. మల్లయ్య పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మం ఆస్పత్రికి తీసుకెళ్లారు.

స్థానిక ఎన్నికల్లో పార్టీ సత్తా చాటాలి

- ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

తొర్రూరు రూరల్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి పార్టీ సత్తా చాటాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి కోరారు. సోమవారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ నాయకులకు అధికారం పోయినా తర్వాత ప్రజలు గుర్తుకు వస్తున్నారని, నిత్యం ప్రజా సంక్షేమ కోసం అనేక పథకాలు, అభివృద్ధి పనులు చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై చిల్లర మాటలతో చెడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులకు బుద్ధి రావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ చైర్మెన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు నిరంజన్‌రెడ్డి, సోమేశ్వర్‌రావు, హమ్యానాయక్, సంతోష్, సత్యనారాయణ, సోమరాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే తెలంగాణ సుభిక్షం

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



దయాకర్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్ చేరిన నాయకులు

తొర్రూరు రూరల్: తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ సీఎంగా ఉంటేనే సుభిక్షంగా ఉంటుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని మడిపెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వేల్పుల వెంకన్న, నర్ర జంపయ్య, ఎండీ పాషా, అబ్బనాపురి వీరాచారితోపాటు మరికొంతమంది కార్యకర్తలు ఎర్రబెల్లి సమక్షంతో బీఆర్‌ఎస్ చేరారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ.. మోసపూరితమైన హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలం దాటిన ఒక్క పథకాన్ని సక్రమంగా అమలు చేయలేదన్నారు. తరచూ దరఖాస్తుల స్వీకరణ పేరుతో కాలయాపన చేయడం తప్పా ప్రజలకు పథకాలు అందడం లేదన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు గడిల సాయిలు, విద్యాసాగర్, రాజ్‌కుమార్, రాజు, వెంకన్న పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం సీజ్

నెల్లికుదురు: అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్న సంఘటన మండలంలోని వావిలాల క్రాస్ రోడ్డు వద్ద సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వావిలాల గ్రామం నుంచి అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు సిబ్బందితో తనిఖీ చేయగా బొలేరో వాహనంలో 25క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గమనించామన్నారు. వాహనంతోపాటు సీజ్ చేసిన పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని బానోతు రాంలా, గోగుల ప్రశాంత్, కావటి శ్రీనివాస్, మట్ట యాదగిరిలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మరిపెడలో దొంగల హల్‌చల్

మరిపెడ రూరల్: రెండు షాపుల్లో చోరీ జరిగిన సంఘటన మండలం కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకు ఎదురుగా ఉన్న షాపుల్లో శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఆయా షాపు బాధితుల కథనం ప్రకారం.. కొందరు గుర్తుతెలియని వ్యక్తులు మండల కేంద్రంలోని నాగార్జున ఫెర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్, సీడ్స్ షాపు వెనుకాల నుంచి తలుపులను పగులగొట్టి, సీసీ కెమెరా హార్డ్‌డిస్క్ తీసుకొని, వైర్లను ధ్వంసం చేశారు. లాకర్‌లో ఉన్న రూ.20,566 నగదుతోపాటు రసాయన మందుల బాక్స్‌ని ఎత్తుకెళ్లారు. అదేవిధంగా లక్ష్మీ దినేష్ ఎంటర్ ప్రైజెస్ కిరాణం షాపులో రూ.10నగదును ఎత్తుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఏఎస్సై హన్మంతు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాడు.

మద్యం మత్తులో దాడి

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బేతోలు గ్రామంలో ఆదివారం ఏర్పుల మల్సూర్ అనే వ్యక్తి మద్యం మత్తులో తన సోదరుడైన ఏర్పుల హుస్సేన్ ఇంటి మీదకు వెళ్లి దాడిచేశాడు. దీంతో అతడి భార్య మహేశ్వరికి గాయాలయ్యాయి. జరిగిన సంఘటనపై బాధిత కుటుంబీకులు కురవి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

సంక్షిప్త సమాచారం

మున్సిపల్ మేనేజర్‌కు వినతి

మహబూబాబాద్: ఈద్గాబజార్, భవానినగర్ తండా సమీపంలోనే దహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దహనసంస్కారాలు నిలిపివేయాలని ఈద్గా బజార్ కాలనీవాసులు అహ్మద్ ఖాన్, ఫిరోజ్ ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం మేనేజర్ శ్రీధర్‌కు కాలనీవాసులు వినతిపత్రాన్ని అందజేశారు.

108 వాహనం తనిఖీ

బయ్యారం: అత్యవర పరిస్థితుల్లో మండల వాసులు 108 వాహన సేవలను వినియోగించుకోవాలని సంస్థ జిల్లా మేనేజర్ బత్తిని మహేష్ అన్నారు. మండల కేంద్రంలోని 108 వాహనంను సోమవారం ఆయన తనిఖీ చేశారు. కార్యక్రమంలో పైలట్ రాంబాబు, ఈఎంటీ నరేష్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

దంతాలపల్లి: మండలంలోని పలుపోలింగ్ కేంద్రాలను ఎంపీడీఓ వివేక్‌రామ్ పరిశీలించారు. బొడ్లాడ, వాల్యతండా, రేపోని, కుమ్మరికుంట్ల, దంతాలపల్లితోపాటు పలు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. వసతుల గురించి ఆరా తీశారు.

సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షురాలిగా భాగ్యలక్ష్మి



గూడూరు: మండలంలోని మట్టెవాడ గ్రామానికి చెందిన కోరం భాగ్యలక్ష్మిని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా నియమిస్తున్నట్లు తెలంగాణ సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షుడు చక్రాల రఘు ఒక ప్రకటనలో తెలిపారు.

పీహెచ్‌సీ సందర్శన

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలోని పీహెచ్‌సీని, కేసముద్రం మండలంలోని కల్వల మోడల్‌స్కూల్ విద్యార్థులు సోమవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. వైద్యసేవల గురించి మెడికల్ ఆఫీసర్ సురేష్ వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నవీన్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించాలి

డోర్నకల్: మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్ ఉదయ్‌కుమార్ ఆదేశించారు. సోమవారం పలు వార్డుల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ అహ్మద్ పాల్గొన్నారు.

డోర్నకల్ మీదుగా బస్సులు నడపాలి

డోర్నకల్: డోర్నకల్ మీదుగా ఇల్లెందు, కొత్తగూడెం, భద్రాచలానికి ఆర్‌టీసీ బస్సులు నడపాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు దేవానాయక్ సోమవారం కోరారు.

బొడ్రాయి వార్షికోత్సవ ఏర్పాట్ల పరిశీలన

మహబూబాబాద్ రూరల్: బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా పట్టణంలోని గ్రామ దేవత సన్నిధిలో ఏర్పాట్లను కమిటీ బాధ్యులు సోమవారం పరిశీలించారు. పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, పర్కాల శ్రీనివాస్ రెడ్డి, మార్నేని వెంకన్న, ఎడ్ల రమేష్, పిల్లి సుధాకర్ పాల్గొన్నారు.

స్థల పరిశీలన

మహబూబాబాద్ రూరల్: మండలంలోని మల్యాల గ్రామానికి మంజూరైన ఉద్యాన డిగ్రీ కళాశాల ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని ఉద్యాన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చీనానాయక్ సోమవారం పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు బెల్లి ముత్తయ్య, చిమ్నానాయక్, వేల్పుల శేఖర్ పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం



దంతాలపల్లి: తమ కుమారుడు అదృశ్యమైనట్లు రామవరం గ్రామానికి చెందిన యువకుడి తల్లిదండ్రులు సోమవారం తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కోల శ్రీను, మంగమ్మ దంపతుల కుమారుడు నవీన్ కుమార్(23) హైదరాబాద్‌లో బైక్ మెకానిక్‌గా పని చేస్తున్నాడు. ఈనెల 9వ తేదీ ఆదివారం తల్లిదండ్రులకు ఫోన్ చేసి ఇంటికి వస్తున్నట్లు యువకుడు తెలిపాడు. ఓ గంట తర్వాత తల్లిదండ్రులు ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వచ్చింది. వెంటనే బంధువులకు ఫోన్ చేస్తే రాలేదన్నారు. పోలీస్‌లను ఆశ్రయించనున్నట్లు యువకుడి తల్లిదండ్రులు తెలిపారు.

బీఆర్‌ఎస్ జెండాను ఎగురవేయాలి

తొర్రూరు రూరల్: వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ జెండాను ఎగుర వేయాలని మాజీ జెడ్పీటీసీ మంగళపెల్లి శ్రీనివాస్, జిల్లా బీఆర్‌ఎస్ నాయకుడు సోమేశ్వర్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని వెంకటాపురం, కంఠాయపాలెం గ్రామాల్లో బీఆర్‌ఎస్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాల్లో నాయకులు శ్రీనివాస్, శ్రీను, భూపతి, మల్లేష్, లింగన్నగౌడ్ పాల్గొన్నారు.

క్రీడాకారిణులపై అఘాయిత్యమంటూ.. సోషల్ మీడియాలో వైరల్

చిన్నగూడూరు: మండలంలోని ఉగ్గంపల్లి మంచ్యాతండాల్లో రెండు రోజులుగా కబడ్డీ క్రీడాపోటీలు జరిగాయి. ఈ క్రమంలో క్రీడాకారిణులు రాత్రి ఓ ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో నలుగురు వ్యక్తులు అఘాయిత్యానికి పాల్పడ్డారంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇదే విషయమై స్థానిక ఎస్సై ఝాన్సీని వివరణ అడుగగా 100కు డయల్ రావడంతో బాలికలు బస చేసిన ఇంటికి వెళ్లి చుట్టుపక్కల పరిసరాలను పరిశీలించి పెట్రోలింగ్ చేశామన్నారు. అనంతరం బాలికలను విచారిస్తే ఇంటి తలుపులు కొట్టినట్లు, నడుచుకుంటూ వస్తున్న శబ్దాలు రావడంతో 100కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

కంటి వైద్యశిబిరం

మరిపెడ రూరల్: మండల కేంద్రంలోని ఆడిటోరియంలో ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆస్పత్రి హైదరాబాద్ వారి సహకారంతో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సైదులు, మెడికల్ ఆఫీసర్ రవి, గద్దల జాన్, తొర్రూరు క్లస్టర్ కోర్డినేటర్ పరశురాములు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల బహూకరణ

మహబూబాబాద్ రూరల్: ఎమ్మెల్యే మురళీనాయక్ సతీమణి ఉమ జన్మదినోత్సవం సందర్భంగా శనిగపురం గ్రామ శివారు బోడ తండాలో కాంగ్రెస్ నాయకుడు గుగులోతు రాములునాయక్ కేక్ కట్ చేసి చిన్నారులకు నోట్ పుస్తకాలు బహూకరించాడు.

షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం

గూడూరు: విద్యుదాఘాతంతో ఓ పూరి గుడిసె దగ్ధమైన సంఘటన మండలంలోని బొల్లెపల్లి ధర్మతండాలో సోమవారం జరిగింది. బాధిత మహిళ బానోతు రామక్క, మాజీ సర్పంచ్ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. రామక్క ఉదయం గుడిసెకు తాళం వేసి కూలీ పనులకు వెళ్లగా ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్‌తో మంటలు వ్యాపించాయి. ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలింది. సమీప తండావాసులు స్పందించి వెంటనే మానుకోట ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా గుడిసె కాలిబూడిదయింది. ఇంటి నిర్మాణం కోసం తెచ్చిన అప్పు లక్ష రూపాయలు కాలిపోయాయి. ఇంట్లో సామగ్రి దగ్ధమై మొత్తం రూ.3లక్షల నష్టం జరిగినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు, మాజీ సర్పంచ్ కోరుతున్నారు.

ఇద్దరికి తీవ్రగాయాలు

గార్ల: గార్లలోని హనుమంతుడి గుడి బజారుకు చెందిన పి.ఉప్పలయ్యతో ఇంటి పక్కన గల లచ్చమ్మ సోమవారం పందుల విషయంలో గొడవ పెట్టుకుంది. గొడవ కాస్తా ఇరువర్గాలు ఘర్షణకు దారితీసింది. వీరిలో ఉప్పలయ్య, లచ్చమ్మ తలలకు తీవ్రగాయాలయ్యాయి. కాగా ఇరువర్గాల ఫిర్యాదు మేరకు ఉప్పలయ్య, సంతోష్, లక్ష్మి, సతీష్, లచ్చమ్మ, పార్వతి లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్‌కె రియాజ్‌పాషా వెల్లడించారు.

బోనస్ డబ్బులు వెంటనే విడుదల చేయాలి



కొత్తగూడ: ప్రభుత్వం ప్రకటించిన సన్న ధాన్యం బోనస్ వెంటనే విడుదల చేయాలని సీపీఐ(ఎంఎల్), న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చలపతిరావు డిమాండ్ చేశాడు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం ఎదురుగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. సన్నధాన్యం కొనుగోళ్లు పూర్తై రెండు నెలలు గడుస్తున్నా ప్రభుత్వం బోనస్ డబ్బులు విడుదల చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని ఆరోపించారు. ఈనెల 20న పార్టీ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి మండలం నుంచి ప్రజలు, రైతులు భారీగా తరలిరావాలని కోరారు. ఈసభలో గౌని అయిలయ్య, మురళీకృష్ణ, బూర్క వెంకటయ్య, యుగేంధర్, మధు, భరత్, రాజమల్లు పాల్గొన్నారు.